క్లుప్తంగా

భాగ్యలక్ష్మిని సన్మానించిన కలెక్టర్



భాగ్యలక్ష్మిని సన్మానిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

మార్కాపుంటౌన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో మార్కాపురం మున్సిపల్ కౌన్సిలర్, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు దొడ్డ భాగ్యలక్ష్మిని కలెక్టర్ దినేష్‌కుమార్ సన్మానించారు. వివిధ రంగాల్లో నిర్వహించిన సేవలకు గానూ కలెక్టర్ వారిని సన్మానించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను క్షేత్ర స్థాయిలో చేర్చేందుకు కృషిచేసినట్లు తెలిపారు. తనను సన్మానించిన కలెక్టర్ దినేష్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.

మృతుని కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సాయం

దొనకొండ: మండలంలోని యర్రబాలెం గ్రామానికి చెందిన సగినాల బూతప్ప (22) వారం క్రితం హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సందర్భంగా దర్శి మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాదరెడ్డి మృతుని కుటుంబానికి సమకూర్చిన రూ.15 వేలను మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి శుక్రవారం అందజేశారు. వారి వెంట మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, బత్తుల వెంకట సుబ్బయ్య యాదవ్, ఇమ్రాన్‌ఖాన్, ఎస్‌ఏపీ శ్రీను, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, ముజాయిద్ పాల్గొన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న రమణారెడ్డి

దొనకొండ: గ్రామాల్లోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మేదరమెట్ల వద్ద జరుగుతున్న సిద్ధం సభను విజయవంతం చేయాలని పార్టీ మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి తెలిపారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో ఇప్పటికే మన ఊరికి మన శివన్న కార్యక్రమం జరుగుతోందని, ఏమైనా ఒడిదుడుకులు వచ్చినా సర్దుకుపోయి పార్టీ విజయానికి కృషి చేద్దామని రమణారెడ్డి తెలిపారు. కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, నూనె వెంకటరెడ్డి, తాల్లూరి లక్ష్మీనగేష్ పాల్గొన్నారు.

శివస్వాములకు వైద్యసేవలు

దర్శి: పట్టణానికి చెందిన జమాల్ ప్రజా వైద్యశాల అధినేత, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం అధికార ప్రతినిధి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా శ్రీశైలం ఘాట్ రోడ్డులో కాలి నడకన శ్రీశైలం వెళ్లే భక్తులకు వైద్య సాయం అందిస్తున్నారు. బాషా ముస్లిం మతస్తుడైనా తోటి వారికి సేవ చేయడమే లక్ష్యంగా ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు డాక్టర్ ఎస్ఎం బాషాకు అభినందనలు తెలిపారు.

భవిష్యత్తును నిర్ణయించనున్న సామాన్యుడి ఓటు

కంభం: వచ్చే ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయించనున్నాయని సామాజికవేత్త, రాజకీయ విశ్లేషకుడు పులుగుజ్జు సురేష్ అన్నారు. శుక్రవారం కంభంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య విలువలు దిగజారిపోతున్న నేపథ్యంలో దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని, రాబోయే ఎన్నికల్లో విద్యార్థులు, యువత కచ్చితంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. రాజ్యాంగ విలువలతో కూడిన సమాజాన్ని పునర్మించుకోవడం కోసం మంచి ప్రభుత్వాన్ని నిర్మించుకోవాలన్నారు. రాష్ట్రమంతటా ఓటరు చైతన్య యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో సిట్రా డైరెక్టర్ ఏసు రత్నం రెడ్డి, పీపుల్స్ యాక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి విజయ్, బుజ్జి పాల్గొన్నారు.

కేదారేశ్వర ఆలయంలో కృష్ణచైతన్య ప్రత్యేక పూజలు



కేదారేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న అన్నా కృష్ణచైతన్య

తర్లుపాడు: శివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని కేతగుడిపిలో ప్రముఖ శైవక్షేత్రమైన గంగా పార్వతీ సమేత కేథారేశ్వర ఆలయంలో మార్కాపురం వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు రాము, రాఘవశర్మలు ఆశీర్వచనం అందించారు. సందర్భంగా అభిషేకం, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ పెద్దమస్తాన్, ఆలయ కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు, రమేష్, సుబ్బరామిరెడ్డి, అచ్చిరెడ్డి, పి. రాము, కోటిరెడ్డి, తదితరులు కృష్ణచైతన్యను ఘనంగా సన్మానించారు.

జగనన్న మేలు మరువొద్దు

● డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



బూచేపల్లి శివప్రసాదరెడ్డి, వెంకాయమ్మలకు గజమాల వేసి స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

దర్శి: జగనన్న మేలు మరువొద్దని, ఫ్యాన్ గుర్తుకి ఓటేసి మళ్లీ ఆయన్నే ముఖ్యమంత్రిగా చేసుకుందామని దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 6వ వార్డులో శుక్రవారం కౌన్సిలర్ పెద్దిరెడ్డి నారాయణమ్మ, నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో మన ఊరు–మన శివన్న కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు ఇంటింటి ప్రచారం చేశారు. బూచేపల్లి కుటుంబానికి గజమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ హారతులిచ్చి ఘనంగా సత్కరించారు. దద్దాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు మేలు చేసేందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ పార్టీని స్థాపించారని చెప్పారు. ప్రజలకు జగనన్న చేస్తున్న మేలును మరిచి పోలేనిదన్నారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ టీడీపీకి ఓటు వేస్తే సంక్షేమ పథకాలకు చేటు అవుతుందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చేది దోచుకోవడం దాచుకోవడం కోసమేనని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, కౌన్సిలర్‌లు మేడం మోహన్‌రెడ్డి, ఆవుల జ్యోతి, తుళ్లూరి బాబూరావు, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, నెడ్‌క్యాప్ డైరెక్టర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, వైఎస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, మాజీ సాగర్ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ సద్ది పుల్లారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కేవీరెడ్డి, చెరుకుపల్లి సత్యనారాయణరెడ్డి, బాలకొండారెడ్డి, పాలకొలను రవిచంద్రారెడ్డి, రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ఉడుముల వెంకటరెడ్డి, ఆర్.భాస్కర్, వైఎస్సార్ సీపీ సంయుక్త కార్యదర్శి దుగ్గిరెడ్డి రమణారెడ్డి, కర్నా భాస్కర్‌రెడ్డి, డొంగరి రమేష్ నాయుడు, దుగ్గిరెడ్డి నాగేంద్రారెడ్డి, కుందురు నరశింహారెడ్డి, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ గంజి వెంకటేశ్వరరెడ్డి, అలవల అంజిరెడ్డి, భాస్కర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

జగనన్న పాలనలో మహిళలకు పెద్దపీట



కేక్ కట్ చేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: రాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతోందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక తన క్యాంప్ కార్యాలయంలో మహిళలతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం తర్వాత అత్యున్నత హోం మినిస్టర్ పదవిని ఇద్దరు మహిళలకు ఇచ్చి జగనన్న గౌరవించారని, తన క్యాబినెట్‌తో పాటు నామినేట్ పదవుల్లో కూడా మహిళలను కూర్చోబెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అనంతరం సర్పంచ్ అరుణాబాయితో పాటు వార్డు సభ్యులు, మహిళా నాయకురాళ్లను ఆయన శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మహిళలు సయ్యద్ ఆయేష, ఎం.రాములమ్మ, కె.అనూరాధ, బి.వనజ, శాంతి బాయి, మధుకుమారి, అన్నమ్మ, పార్వతి, నూర్జహాన్, జ్యోతిబాయి, రమణమ్మ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందిస్తున్న జంకె

మార్కాపురం: ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారుల కుటుంబాలకు అందజేశారు. పట్టణానికి చెందిన సత్యనారాయణ రెడ్డి, సింగపోగు రవికుమార్ కుటుంబాలకు శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించారు. లక్ష్మీచెన్నకేశవస్వామి మాజీ ధర్మకర్త అర్జున్‌రావు, పార్టీ నాయకులు పంబి వెంకటరెడ్డి, జిల్లా ఏపీపీ దొండపాటి గాంధీ పాల్గొన్నారు.

వైఎస్సార్ అడుగు జాడలే ఆదర్శం



వైఎస్సార్ విగ్రహావిష్కరణ చేసి మాట్లాడుతున్న డాక్టర్ శివప్రసాదరెడ్డి

ముండ్లమూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అడుగు జాడలే ఆదర్శమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని ఈదరలో శుక్రవారం రాత్రి దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా వైఎస్సార్ పాలన సాగిందన్నారు. ఆ మహానేత రైతు సంక్షేమం, మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసి ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. అన్ని వర్గాలలో మహిళలకు యాభై శాతం రిజర్వేషన్లు అమలు చేసిన దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి మాత్రమేనని బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. అనంతరం విద్యుత్ లోవోల్టేజీకి శాశ్వత పరిష్కారంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మండల ఇన్‌చార్జి వెంకటరత్నం, నరసింహారెడ్డి, ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ తాతపూడి మోజెస్ రత్నంరాజు, మండల కన్వీనరు బిజ్జ సుబ్బారెడ్డి, మాజీ కన్వీనరు సూదిదేవర అంజయ్య, వైస్ ఎంపీపీలు బంక రమణమ్మ నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లగట్ల ఈశ్వరాచారి, తాతపూడి శాంతకుమార్, అన్నపురెడ్డి భిక్షాల్‌రెడ్డి, ఇరుగుల కొండారెడ్డి, అబ్బనీ అంజిరెడ్డి, రెడ్డి సంఘ జిల్లా అధ్యక్షుడు మేకల వెంకటేశ్వరరెడ్డి, మేడగం వెంకట రమణారెడ్డి, మేదరమెట్ల కోదండ రామయ్య పాల్గొన్నారు.

జంకెకు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ సురేష్



జంకెకు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న సురేష్

మార్కాపురం: ఏపీఐఐసీ చైర్మన్, జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డిని డాక్టర్ చిలక సురేష్ శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేకూర్చేవిధంగా ఉన్నాయన్నారు. మార్కాపురానికి ప్రభుత్వ వైద్య కళాశాల రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసి.. సీఎం జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు పి. శ్రీనివాసరెడ్డి, లాయర్ చిలక ప్రదీప్‌కుమార్ తదితరులున్నారు.

కలిసి కష్టపడి విజయాన్ని సాధిద్దాం

● డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

ముండ్లమూరు: రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేయాలని దర్శి ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రం ముండ్లమూరులో శుక్రవారం రాత్రి మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఆదివారం మేదరమెట్ల వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి సారథ్యంలో నిర్వహిస్తున్న సిద్ధం సభకు ప్రజలు, నాయకులు, కార్యకర్తలను సిద్ధం చేయాలని చెప్పారు. ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా తక్షణమే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ తాతపూడి మోజేష్ రత్నం రాజు, మండల కన్వీనర్ బిజ్జం సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య, వైస్ ఎంపీపీ బంక రమణమ్మ నాగిరెడ్డి, సర్పంచుల సంఘ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లగట్ల ఈశ్వరాచారి, పసుపుగల్లు ఉప సర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, తాతపూడి దేవయ్య, గజ్జల రామ మునలారెడ్డి, అన్నపురెడ్డి తిరుపతిరెడ్డి, గాయం ప్రసాదరెడ్డి, ఎంపీటీసీ గండి అనిల్, అన్నపురెడ్డి ఆదినారాయణరెడ్డి, అన్నపురెడ్డి భిక్షాల్‌రెడ్డి, ఇరుగుల కొండారెడ్డి పాల్గొన్నారు.

నేడు గురుకుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

యర్రగొండపాలెం: స్థానిక మాచర్ల రోడ్డులోని గిరిజన గురుకుల పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం శనివారం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. 1993–2023 బ్యాచ్‌లకు చెందిన దాదాపు 2400 మంది పూర్వ విద్యార్థులు హాజరవుతారని పేర్కొన్నారు. పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సమేతంగా హాజరు కావాలని కోరారు.



నాగంపల్లిలో ఎమ్మెల్యే అన్నాను సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సిద్ధం సభకు తరలిరండి

కొనకనమిట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తలపెట్టిన సిద్ధం సభకు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలి రావాలని మార్కాపురం నియోజకవర్గ సమన్వయ కర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోరారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని నాగంపల్లి, చినమనగుండం, గొట్లగట్టు, పాతపాడు, తువ్వపాడు గ్రామాల్లో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెద వెంకటరెడ్డి, ఉడుముల గురవారెడ్డి, సీసీకేఆర్ శ్రీనివాసులరెడ్డితో కలిసి పర్యటించి ప్రజలతో మాట్లాడారు. విశ్వసనీయతకు కట్టుబడిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మీరందరూ మళ్లీ ఆశీర్వదించి, గెలిపించి జగనన్నను ముఖ్యంత్రిగా చేయటానికి కృషి చేయాలని కోరారు. ఈ నెల 10న అద్దంకి దగ్గర నిర్వహించే సిద్ధం సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో నాయకులు సాదరంగా స్వాగతం పలికి మద్దతు తెలిపారు.

తాటిపర్తికి ఘన స్వాగతం



తాటిపర్తికి స్వాగతం పలుకుతున్న ప్రముఖులు

త్రిపురాంతకం: మహాశివరాత్రి సందర్భంగా శ్రీ త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయం సామాజిక సత్రాల వద్దకు వెళ్లిన వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్‌కు ఘన స్వాగతం లభించింది. త్రిపురాంతకం ఆలయాలకు వచ్చిన ఆయన్ను కలిసిన సామాజిక సత్రాల నిర్వాహకులు ఆయా సామాజిక వర్గాల సత్రాలకు ఆహ్వానించారు. ఈ ఆలయాల వద్ద దాదాపు అన్ని సామాజిక వార్గాల వారికి సత్రాలు ఉన్నాయి. భక్త జనులు, యాత్రికులతో నిండి ఉన్న సత్రాల వద్దకు వెళ్లిన వైఎస్సార్ సీపీ నాయకులకు ఘన స్వాగతం పలకడంతో పాటు చంద్రశేఖర్‌ను సన్మానించారు. ఈయన వెంట ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఐవీ సుబ్బారావు, ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, సర్పంచ్ పొన్న వెంకటలక్ష్మి, మార్కెట్ యార్డు చైర్మన్ నాగమణి పోలిరెడ్డి, సచివాలయ కన్వీనర్ యల్లారెడ్డి, మహిళ కార్యదర్శి సరళ ఉన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన వైస్ చైర్మన్



ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఇస్మాయిల్, తదితరులు

మార్కాపురం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలందరికీ గృహాలు పథకంలో భాగంగా జగనన్న కాలనీలకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకున్న లబ్ధిదారులకు 10వ సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు ఇళ్లపట్టాలను మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం సొంతింటి కల నెరవేర్చిందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మరొకసారి సీఎంగా జగనన్న గెలుపునకు అంతా కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యేగా అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. జె. శ్రీనివాసులు, నటుకుల చంద్రశేఖర్, పాపిశెట్టి, కొప్పరపు శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అన్నా



శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు దంపతులు, ఆయన తనయుడు కృష్ణచైతన్య

మార్కాపురం టౌన్: శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా మార్కాపురం వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే అన్నా రాంబాబు దంపతులు, తనయుడు కృష్ణచైతన్య, కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు, తనయుడు కృష్ణచైతన్య కుటుంబ సభ్యులకు ఆలయ సిబ్బంది ఘనస్వాగతం నిర్వహించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జగద్గురు ఆదిశంకరాచార్య స్వామివారికి పూజలు చేశారు. పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆశీర్వచనం అందచేశారు.

భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు



ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డిని సన్మానిస్తున్న దేవస్థానం సిబ్బంది



ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పూజలు



పూజలందుకుంటున్న కాశీ అన్నపూర్ణదేవి సమేత విశ్వేశ్వరస్వామి



మోట్ల మల్లికార్జునపురంలో అన్నదానం

గిద్దలూరు రూరల్: మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని పలు శివాలయాల్లో భక్తులు శుక్రవారం వేకువ జామున నుంచే పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని శ్రీపాతాళ నాగేశ్వరస్వామి ఆలయం, కెఎస్ పల్లె సమీపంలోని ఎగువ భీమలింగేశ్వరస్వామి ఆలయాలల్లో గిద్దలూరు సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే పిడతల సాయికల్పనారెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భీమలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఎడ్ల పోటీలను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు కామూరి రమణారెడ్డి భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం, అల్పాహారం ఏర్పాటు చేశారు.

త్రిపురాంతకం: త్రిపురాంతకం ఆలయంలో ప్రముఖులు పూజలు చేశారు. ఎస్పీ పరమేశ్వరరెడ్డి, సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఎస్పీ అశోక్‌వర్ధన్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, యర్రగొండపాలెం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్, ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, సర్పంచ్ పొన్న వెంకటలక్ష్మి, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, వైఎస్సార్ సీపీ కన్వీనర్ పోలిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ యల్లారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు దగ్గుల గోపాల్‌రెడ్డి, ఆలయాల మాజీ చైర్మన్ పద్మజ మల్లికార్జున్, తహసీల్దార్ రామకృష్ణ శివప్రసాద్ పాల్గొన్నారు.

రాచర్ల: మండలంలోని రామాపురం సమీపంలోని సిద్ధిభైరవేశ్వర, అక్కపల్లెలోని కనక సురభేశ్వర, సత్యవోలులోని రామలింగేశ్వర దేవస్థానాల్లో శివరాత్రి పండగ సందర్భంగా వేలాది భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రామాపురంలోని సిద్ధిభైరవేశ్వర స్వామి ఆలయంలో మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త కేపీ నాగార్జున రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు, అనంతరం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డికి ఆలయ ధర్మకర్త మదిరె శ్రీరంగారెడ్డి, ఉప ధర్మకర్త వెంకట నారాయణరెడ్డి పూలమాల వేసి సన్మానం చేశారు. జేఏసీ మండల కన్వీనర్ బెల్లం నాగిరెడ్డి, బిజ్జం వాణి భూపాల్‌రెడ్డి, గుండా రెడ్డి, బద్దెటి ప్రవీణ్‌కుమార్, సూర పాండు రంగారెడ్డి, సూరా స్వామిరంగారెడ్డి పాల్గొన్నారు.

శ్రీశైలం యాత్రికులకు అన్నదానం

పెద్దదోర్నాల: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం వెళ్లే యాత్రికులు, శివభక్తులకు పలు దార్మిక సంస్థలు అన్నదానంతో పాటు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మండల రెడ్ల సంఘం, ఇస్కాన్ , శ్రీకృష్ణదేవరాయల కాపు, బలిజ ఒంటరి తెలగ సేవా సంఘం, పెద్ద బొమ్మలాపురం గ్రామస్తులు, మార్కాపురానికి చెందిన శివదీక్ష సంఘం సేవా భారత్, దర్శి మండలం తానం చింతల గ్రామస్తులు, విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పలువురు యువకులు అన్నదానం చేపట్టారు.

దర్శి: మండలంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారు జామున అభిషేకం, బిల్వార్చన, అష్టోత్తర శతనామావలి పూజలు చేశారు. భరతనాట్యం ప్రదర్శనలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఆయన సతీమణి నందిని, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు పాల్గొన్నారు. స్వామివారికి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

మహిళలు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలి

పెద్దదోర్నాల: దేశంలోని మహిళలందరూ విద్యావంతులై దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఎంపీడీఓ నాసర్‌రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుమ్మా పద్మజను ఆయన సత్కరించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో మహిళల అక్షరాస్యత శాతం తక్కువగా ఉందని, మహిళలు నూరు శాతం అక్షరాస్యతను సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సిబ్బంది శ్రీనివాసరావు పాల్గొన్నారు.